# చోళమండలానికి కలిసొచ్చిన వడ్డీ ఆదాయం

ఆర్థిక సేవల సంస్థ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ నికర లాభం ఈ ఆర్థిక సంవత్సరం (2017-18) తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో గతంతో పోల్చితే 25 శాతం ఎగిసి 207కోట్ల రూపాయలుగా నమోదైంది. నికర వడ్డీ ఆదాయం పెరగడం వల్లే లాభాలు పెరిగాయని సంస్థ తెలిపింది. నిరుడు 7.1 శాతంగా ఉన్న నికర వడ్డీ ఆదాయం వృద్ధిరేటు.. ఈసారి 8 శాతంగా నమోదైందని సంస్థ వెల్లడించింది.